

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

బుధవారం,17 డిశంబర్ 2025

8 పేజీలు


# అన్నవరం ఆలయంలో తిష్టవేసిన 'అవినీతి కోటరీ'!



## కమిషనర్ ఆదేశాలకు మంగళం




- పురోహితుల 'దానాల' వసూళ్లపై ఉక్కుపాదం మోపకపోతే హిందూ ధర్మానికే ముప్పు!
- 'కల్యాణ' కాసులు.. సత్యనారాయణ స్వామి సాక్షిగా ఆగని 'దోపిడీ'!
- కమిషనర్ ఆదేశాలు ప్రకారం దోపిడీకి పాల్పడిన పురోహితులపై వేటు వేస్తారా ?
- కమిషనర్ ఆదేశాలను నూతన ఈవో వేండ్ర అమలుపరిచేనా.! అది సాధ్యమేనా ఆయనకి..!


**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**

తూర్పుగోదావరి జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం, గత కొంతకాలంగా అవినీతికి, అక్రమాలకు అడ్డాగా మారిందన్న ఆరోపణలు ఇప్పుడుఅగ్గి రాజేస్తున్నాయి. భక్తుల నుంచి వ్రత పురోహితులు అదనపు డబ్బులు వసూలు చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలంటూ దేవాదాయ ధర్మాదాయశాఖ కమిషనర్ ఈఏడాది మార్చిలోనే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినా, గతఆలయ కార్యనిర్వహణాధికారి సుబ్బారావు వాటిని పట్టించుకోకపోవడం, వ్రత పురోహితులు అవినీతికి పాల్పడి దొరికిపోవడం, వారిని సస్పెండ్ చేయాలంటూ ఓభక్తుడు పీజిఆర్ఎస్ కు ఫిర్యాదు చేయడం ఏడుగురు వ్రత పురోహితుల అక్రమ వసూళ్ల బాగోతం, నూతన ఈవో వేంద్ర చర్యలు తీసుకోకపోవడంపై తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కమిషనర్ ఆదేశాలను సైతం బేఖాతరు చేసేంత 'పెద్దల' మద్దతు ఎవరికుంది?అన్న ప్రశ్నఇప్పుడుభక్తులను వేధిస్తోంది.

**కమిషనర్ ఆదేశాలివీ.. ఆలయంలో జరిగిందిది !**

2025,మార్చి 1వ తేదీన కమిషనర్ కార్యాలయం నుంచి జారీఅయిన సర్క్యులర్ (L.Dis.No: B1/ COE-12024(51)/43/2025)లోని ముఖ్యాంశాలు




దిగ్భ్రాంతి కలిగిస్తున్నాయి.వ్రతాలపేరుతో పురోహితులు అక్రమంగా డబ్బులు డిమాండ్ చేయకుండా నిబంధనలు విధించాలని, సీసీ కెమెరాల వీడియో ఫుటేజీని సమర్థవంతంగా 'నిఘా'కోసం వినియోగించాలని కమిషనర్ ఖరాఖండిగా ఆదేశించారు. అంతేకాదు, టికెట్ కొనుగోలు

- తరువాయి 2లో..

# 'రంగరాయ'లో వసతి గృహాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి

**- లోక్ సభలో కేంద్రాన్ని కోరిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్**



**కాకినాడ,మేజర్న్యూస్ :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఎంతో ప్రసిద్ధి చెందిన రంగరాయ వైద్య కళాశాలలో అసంపూర్తిగా నిలిచిపోయిన వైద్య విద్యార్థినీ విద్యార్థుల వసతి గృహాల నిర్మాణాలను పూర్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా మంగళవారం లోక్‌సభలో సప్లిమెంటరీ డిమాండ్స్ ఫర్ గ్రాండ్స్ పై జరిగిన చర్చలో ఎంపీఉదయ్ శ్రీనివాస్ మాట్లాడారు. కేంద్రం ప్రతిపాదిస్తున్న 1.32 లక్షల కోట్ల ప్రతిపాదిత అదనపు వ్యయాన్ని జాతీయ ప్రయోజనాలతో పాటు నియోజకవర్గాలస్థాయిలో ప్రాంతీయ అవసరాలకు వినియోగించేందుకు చర్యలు తీసుకోవాలనికోరారు.ఇందులో భాగంగా కాకినాడ పార్లమెంట్ పరిధిలో ప్రతిష్టాత్మక రంగరాయ వైద్య కళాశాల ఆవరణలో అసంపూర్తిగా నిలిచిపోయిన వైద్య విద్యార్థుల వసతి గృహాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేందుకు కేంద్రం నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం రంగరాయ కళాశాలలో నిర్మాణంలో ఉన్న పీజీ లేడీస్ హాస్టల్ 35 శాతం, పీజీ జెంట్స్ హాస్టల్ 15 శాతం పనులు మాత్రమే పూర్తవగా యూజీ హాస్టల్ ఇంకా బేస్మెంట్ స్థాయిలోనే ఉందన్నారు, ప్రస్తుతం కళాశాలలో వినియోగంలో ఉన్న వసతి గృహాలు శిధిలావస్థకు చేరవడంతో వైద్య విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఈ ఏడాది అక్టోబర్‌లో

- తరువాయి 2లో..

# ప్రజాదర్బార్‌కు వెల్లువెత్తిన అర్జీదారులు

**- మంత్రి సుభాష్ ప్రజా దర్బార్‌కు రెండో రోజు 950 అర్జీలు**

**మీ కష్టం..సమస్య నాది..అండగా ఉంటా..అర్జీదారులకు భరోసా ఇచ్చిన మంత్రి సుభాష్**



**రామచంద్రపురం,మేజర్న్యూస్ :** ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమ, మంగళవారాల్లో నిర్వహించిన ప్రజా దర్బార్‌కు విశేష స్పందన లభించింది. రామచంద్రపురం నియోజవర్గంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలతో మంత్రి క్యాంపు కార్యాలయం కిటకిటలాడింది.గతసోమవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌కు 800 అర్జీలు రాగా, మంగళవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌కు 950వరకూ అర్జీలు అందాయి. మంత్రి సుభాష్‌తో పాటు, వివిధ శాఖల అధికారులు, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, బిజెపి నాయకులు దూడల శంకర్ నారాయణ, కె.గంగవరం, కాజులూరు మండలాల టిడిపి అధ్యక్షులు మేడిశెట్టిరవికుమార్,చవ్వాకుల నారాయణమూర్తి,

- తరువాయి 2లో..

# అన్నవరం ఆలయంలో తిష్టవేసిన 'అవినీతి కోటరీ'!

మొదటిపేజీ తరువాయి

చేసిన తర్వాత భక్తులు ఒక్క రూపాయి కూడా అదనంగా చెల్లించాల్సిన అవసరం లేదనే విషయాన్ని పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ (మైక్) ద్వారా నిరంతరం ప్రకటించాలని కూడా స్పష్టం చేశారు. మరి ఈ ఆదేశాలను 'మౌనం' ఎందుకు కమ్మేసింది? ఈ ఈవో వేంద్ర త్రినాధరావు అయినా కమిషనర్ ఆదేశాలు కచ్చితంగా పాటిస్తారా..అన్నది భక్తులు వేచి చూస్తున్న అంశం.

**అమలు కాని ఆదేశాలు...**
**అందుకే యథేచ్ఛగా దోపిడీ!**

అంతకుముందు పనిచేసిన ఈవో సుబ్బారావు హయాంలో ఈఉత్తర్వులు చెత్తబుట్ట పాలైనట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సుదీర్ఘకాలంగా పాతుకుపోయిన కొన్ని 'సెక్షన్ హెడ్స్' సహకారంతో వ్రత పురోహితుల్లో కొందరు ' తమ విశ్వరూపం' ప్రదర్శిస్తున్నారు. వ్రతాలు చేయించుకోవడానికి వచ్చిన సాధారణ భక్తులను పురోహితులు కొందరు భయభ్రాంతులకు గురి చేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. స్వామివారి వ్రత ఫలితం దక్కాలంటే అంటూ పవిత్రతకు విరుద్ధంగా నిర్లజ్జగా వస్త్రదానం,గృహదానం,గోదానం వంటి వాటి పేర్లతో డబ్బులు డిమాండ్ చేస్తూ... 250 మంది వ్రత పురోహితులు వీటిని పంచుకోవాలని మభ్యపెడుతూ అదనపు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని భక్తులు కన్నీరు పెడుతున్నారు.

ముఖ్యంగా, వ్రత పురోహితులు సవితాల వీర వెంకటరమణ, పెద్దింటి తేజస్వి, పెండ్యేల వి.ఆర్.బి.కే. శర్మ, స్పెషల్ గ్రేడ్ పురోహితులు చామర్తి వెంకటరెడ్డి పంతులు, పొన్నపల్లి వెంకటశాస్త్రి, తోట్యేటి హరినాథ సుబ్రహ్మణ్యం, చామర్తి జగ్గారావు లపై అక్రమ వసూళ్లకు పాల్పడినట్లుగా గట్టి ఆధారాలతో నిరూపితమైంది. ఇలాంటి పురోహితుల కారణంగానే ఆలయానికి చెడ్డపేరు వస్తోందని ఇతర వ్రత పురోహితులు, భక్తులు మండిపడుతున్నారు. రూ.కోట్లలో భక్తుల నుంచి వసూలు చేసిన అక్రమ వసూళ్లలో పెద్ద మొత్తం ఓ ప్రముఖ సీనియర్ మెట్ట ఎమ్మెల్యేకు ముట్ట చెప్పినట్లుగా సమాచారం. అంతేకాకుండా మరికొందరు పెద్దల పేర్లతో లక్షల్లో వాటాలు ఇచ్చినట్లు రికార్డులలో రాసి వ్రత పురోహితుల పెద్దలు రూ.కోటి వరకు నొక్కేసినట్లు తెలిసింది.

**సీసీటీవీ సాక్ష్యం.. రక్షణ ఎవరికి?**

కమిషనర్ ఆదేశాల ప్రకారం దానాల పేరుతో దోపిడీ చేసిన పురోహితులను సస్పెండ్ చేయకపోవడానికి మెట్ట ప్రాంతంలో సీనియర్ ఎమ్మెల్యేకి ముడుపులు ఇవ్వడమేనని, ఆయన పేరు చెబుతూ ఈ వ్రత పురోహితులు అక్రమాలు చేసినా మమ్మల్ని పీకేది లేదంటున్నారని సర్వత్రా గుసగుసలు వినిపిస్తున్నాయి. ఆలయంలో అవినీతి పరాకాష్టకు చేరిన కారణంగానే, పైన పేర్కొన్న ఏడుగురు వ్రత పురోహితులు అక్రమాలకు పాల్పడినట్లు సీసీటీవీ ఫుటేజీలలో, మైక్ వాయిస్ రికార్డర్‌లలో స్పష్టంగా రుజువైనా వారిని వెనకేసుకురావడం దారుణమని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ చర్య అవినీతిని ప్రోత్సహించడమే తప్ప మరొకటి కాదని, ధర్మాన్ని అపహాస్యం చేయడమేనని వారు మండిపడుతున్నారు. జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ భక్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చర్యలు తీసుకోమని ఆదేశించినా కలెక్టర్‌ను తప్పుదోవ పట్టించే విధంగా దేవస్థానం అధికారులు నివేదిక సమర్పించినట్టు తేటతెల్లం అయింది.

**కొత్త ఈవోకు 'కత్తిమీద సాము'!**

ఈ సంక్షోభ సమయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఈవో వేంద్ర త్రినాధరావు ఇది అతిపెద్ద సవాలుగా, కత్తిమీద సాములా మారింది. 2023లో ఇచ్చిన ఆదేశాలతో పాటు 2025 మార్చిలో కమిషనర్ జారీ చేసిన గట్టి సర్క్యులర్‌ను ఆయన తక్షణమే, తూ.చ. తప్పకుండా అమలు చేయాల్సిన చారిత్రక అవసరం ఉంది. అక్రమాలకు పాల్పడిన ఈ ఏడుగురు పురోహితులపై తక్షణమే సస్పెన్షన్ వేటు వేయాలి అనేది భక్తుల సింహనాదం.కేవలం ఆదేశాల అమలుతో సరిపెట్టకుండా, ఏళ్ల తరబడి వివిధ సెక్షన్‌లలో తిష్టవేసిన ఉద్యోగుల అవినీతిని వదిలించడానికి ఆలయ ఉద్యోగులను కమీషనర్ ఆదేశాలు సర్క్యులర్ నం. ఎ2/ 11026/8/2023. తేది: 22.06.2023. ప్రకారం తక్షణమే 'రొటేషన్' విధానంలో మార్చాలని భక్తులు, ధార్మిక సంస్థలు ఆయన్ను గట్టిగా డిమాండ్ చేస్తున్నాయి. నూతన ఈవో త్రినాధరావు కఠిన చర్యలు తీసుకుంటేనే ఆలయంలో క్రమశిక్షణ నెలకొని, హిందూ ధర్మం వెలుగొందుతుందని, దోపిడీ లేకుండా భక్తులు ప్రశాంతంగా వ్రతాలు, దర్శనాలు చేసుకోగలరని భక్తులు కోరుకుంటున్నారు.

## మెడికవర్ హాస్పిటల్స్‌లో వెన్నెముక సమస్యలకు అత్యాధునిక సాంకేతిక శస్త్ర చికిత్సలు




కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడలోని మెడికవర్ హాస్పిటల్స్‌లో వెన్నెముక సమస్యలకు అత్యాధునిక సాంకేతికతతో కూడిన ఎండోస్కోపిక్ స్పైన్ శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది. కాకినాడలోనే తొలిసారిగా ఈ స్థాయి ఆధునిక చికిత్సలు అందుబాటులోకి రావడం ద్వారా వెన్నెముక సంబంధిత సమస్యలతో బాధపడుతున్న రోగులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు.ఈ విధానంలో చేసే శస్త్రచికిత్సలు ఓపెన్ స్పైన్ సర్జరీతో పోలిస్తే మరింత సురక్షితమైనవి, తక్కువ నొప్పి, తక్కువ రక్తస్రావం, చిన్న కోతతో కూడిన శస్త్రచికిత్స, త్వరగా కోలుకోవడం వంటి అనేక లాభాలు ఉన్నాయని తెలిపారు. చికిత్స అనంతరం రోగులు తక్కువ సమయంలోనే నడవగలగడం, త్వరగా సాధారణ జీవనశైలికి తిరిగి రావడం ఈ పద్ధతిలోని ప్రధాన ప్రత్యేకతగా వైద్యులు వివరించారు.

డా. చందు లింగోలు (ఎంబిబిఎస్, ఎంఎస్- జనరల్ సర్జరీ, ఎంసిహెచ్- న్యూరోసర్జరీ), కన్సల్టెంట్ స్పైన్ & ఎండోస్కోపిక్ స్పైన్ సర్జన్ మాట్లాడుతూ వెన్నెముక డిస్క్ సమస్యలు, నరాలపై ఒత్తిడి, నడుము మరియు మెడ నొప్పులు వంటి సమస్యలకు ఈ చికిత్సలు అత్యంత ప్రభావవంతంగా ఉంటాయని ఆయన తెలిపారు. ప్రజలు ఖరీదైన చికిత్సల కోసం ఇతర నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, కాకినాడలోనే అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన స్పైన్ శస్త్ర చికిత్సలు అందుబాటులోకి రావడం ఆనందకరమైన విషయం అని తెలిపారు.వెన్నెముక సమస్యలతో బాధపడుతున్న రోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు సూచించారు.

# పిల్లలకు రక్షణ కవచం పోలియో టీకా

- డా.శుభ శేఖర్ రెడ్డి
- పోలియో చుక్కల వేయడానికి ఏర్పాట్లు
- నవజాత శిశు రక్షణకు ప్రత్యేక విభాగం




**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఈ నెల ఆదివారం (21) నాడు జగనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో ఐదు సంవత్సరాలు లోపు పిల్లలకు తప్పక పోలియో చుక్కలు వేయించాల్సిందిగా బ్లూ రైన్ హాస్పిటల్ అధినేత డాక్టర్ శుభ శేఖర్ రెడ్డి కోరారు. రాష్ట్ర ప్రభుత్వం దీనికోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసిందని వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తల్లులను ఆయన కోరారు. పోలియో వంటి మహమ్మారి వ్యాధి పిల్లలకు సంక్రమించకుండా ఉండేందుకు ఎంతో ఖరీదైన వ్యాక్సిన్ ఉచితంగా పిల్లలకు అందించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం పిల్లల పాలిట వరంగా డాక్టర్ శుభ శేఖర్ రెడ్డి ప్రస్తావించారు. ధృతి ఫౌండేషన్ ద్వారా నవజాత శిశువుల వైద్యరక్షణకు ప్రత్యేక సహాయ సహకారాలను అందిస్తున్నామని వాటిని పేరెంట్స్ సద్వినియోగం చేసుకోవలసిందిగా ఆయన కోరారు.కాకినాడ దంటు వారి వీధిలో ఉన్న బ్లూ రైన్ హాస్పటల్ ప్రాంగణంలో డిసెంబర్ 21న పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల సహకారంతో ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామని ఆరోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు చుక్కలు వేసే కార్యక్రమం జరుగుతుందని డాక్టర్ శుభ శేఖర్ రెడ్డి చెప్పారు. నవజాత శిశువుల పరిరక్షణకు తాము ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని అందులో భాగంగా భవిష్యత్తులో ఎటువంటి అంటూ వ్యాధులు సంక్రమించకుండా ఉండేవిధంగా వాక్సినేషన్ కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా చిన్నారులకు ఇస్తున్నామని డాక్టర్ శుభ శేఖర్ రెడ్డి వివరించారు. చిన్న పిల్లలు పోలియో చుక్కలు వేయించకోకపోతే వారి కి పోలియో వైరస్ సోకే ప్రమాదం ఉంటుందని డాక్టర్ శుభ శేఖర్ రెడ్డి హెచ్చరించారు. ఈ వైరస్ ముఖ్యంగా నాడీ వ్యవస్థపై దాడి చేస్తుంది. దీనివల్ల శాశ్వత పక్షవాతం వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఒక్కోసారి ఈ వైరస్ శ్వాసకోశ కండరాలపై ప్రభావం చూపి ప్రాణాపాయానికి కూడ దారితీయ వచ్చని చెప్పారు. అందుకే పోలియో టీకా ఒక రక్షణ కవచం లాంటిదని, ఇది పిల్లల భవిష్యత్తును మనం కాపాడినవారు అవుతామని డాక్టర్ శుభ శేఖర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## 'రంగరాయ'లో వసతి గృహాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి

మొదటిపేజీ తరువాయి

కళాశాల అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి స్వయంగా పరిశీలించానని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ గుర్తు చేశారు.కేంద్రం తక్షణం స్పందించి అసంపూర్తిగా నిలిచిపోయిన జి+4 పీజీ లేడీస్ హాస్టల్ నిర్మాణానికి రూ.21.25 కోట్లు, జి+3 పీజీ జెంట్స్ హాస్టల్ నిర్మాణానికి రూ.10.90 కోట్లు నిధులు మంజూరుచేయాలని తద్వారా విద్యార్థుల వెతలు తీరడంతో పాటు,కళాశాలలో పీజీ సీట్లు విస్తరించేందుకు దోహదపడుతుందని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

## ప్రజాదర్బార్‌కు వెల్లువెత్తిన అర్జీదారులు

మొదటిపేజీ తరువాయి

స్వచ్ఛ్ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్, జనసేన అధ్యక్షులు చిర్రా రాజకుమార్‌లు పాల్గొన్నారు. సోమవారం నాడు రామచంద్రపురం, రామచంద్రపురం రూరల్ మండలాల వారికి నిర్వహించగా, మంగళవారం కాజులూరు, కె గంగవరం మండలాల ప్రజలకు ప్రజా దర్బార్ నిర్వహించారు. దివ్యాంగుల పెన్షన్, దివ్యాంగ ఉపకరణాలు, కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు, ముఖ్యమంత్రి సహాయ నిధి, ఇళ్ల స్థలాలు, ఉద్యోగ అవకాశాలు, స్మశాన వాటికలు, డంపింగ్ యార్డ్ తదితర సమస్యలపై అధికంగా అర్జీలు అందాయి. మంత్రి సుభాష్ స్వయంగా ఆర్జీలు పరిశీలించి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో ప్రజా దర్బార్ నిర్వహిస్తు న్నామన్నారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, అర్జీ నమోదు చేసి, దాని పరిష్కారం వచ్చే విధంగా చర్యలు తీసుకుంటూ, ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం చూపుతామని పేర్కొన్నారు. కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ప్రజాదర్బార్లో స్వీకరించిన అర్జీలు తక్షణం పరిష్కారం చూపి కూటమి ప్రభుత్వానికి అధికారులు మంచి పేరు తీసుకురావాలని కోరారు. మంచి ఆశయం తో చేపట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమం పట్ల ప్రజల్లో మరింత విశ్వాసం కలిగేలా అధికారులు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ డిఈ రాంబాబు, కాజులూరు తహసిల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్, మండల ప్రజా పరిషత్ అధికారి జె.రాంబాబు, కె.గంగవరం ఎంపీడీవో శ్రీనివాస్, ఎస్సై లక్ష్మణ్, ఉపాధి భవన్ ఇన్చార్జి కీర్తి, వివిధ శాఖల అధికారులు, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.ప్రజాదర్బార్ లో మంత్రి సుభాష్ ఔదార్యంప్రజాదర్బార్లో ఉదయం నుంచి అర్జీలు స్వీకరించిన మంత్రి సుభాష్ కొంతమంది అర్జీదారుల కష్టాలు చూసి మానవతా దృక్పథంతో పలువురికి ఆర్థికంగా సహాయం అందించారు. చోడవరంకు చెందిన అయినవిల్లి సత్యవతి మానసిక వ్యాధితో బాధపడుతుండగా మంత్రి సుభాష్ ఆమెకు రూ.10 వేలు చెక్కు అందించి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. అలాగే తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న అముజూరు గ్రామానికి చెందిన సాక చిన బంగార్రాజుకు రూ.3 వేలు ఆర్థిక సహాయం, నిత్యవసర వస్తువులు అందజేశారు. అలాగే రామచంద్రపురం కు చెందిన నడిపల్లి సత్యనారాయణ ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతూ ప్రజా దర్బార్‌కి వచ్చారు. అతని ఆరోగ్య సమస్య తెలుసుకొని నెలకు సరిపడా అవసరమైన మందులు కొని అందించారు. కేవలం అర్జీలు తీసుకోవడానికే పరిమితం కాకుండా, మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం చేయడం పట్ల అటు అధికారులు, ఇటు అర్జీదారులు మంత్రి సుభాష్ మంచితనానికి ఆనందం వ్యక్తం చేశారు. అలాగే అర్జీదారుల కోసం ప్రత్యేక వైద్య శిబిరం, మందులు, అర్జీదాలకు భోజన సదుపాయం కల్పించి ప్రజల మన్ననలు పొందారు.

## నీటి పన్ను బకాయిల వసూలుపై..

**కాకినాడ నగరపాలక సంస్థ కఠిన చర్యలు!**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో పేరుకుపోయిన నీటి పన్ను బకాయిల వసూలును వేగవంతం చేసేందుకు నగరపాలక సంస్థ కఠిన చర్యలకు ఉపక్రమించింది. నగరాభివృద్ధి, తాగునీటి సరఫరా నిర్వహణ సజావుగా సాగేందుకు పన్నుల చెల్లింపు అనివార్యమని స్పష్టం చేస్తూ, బకాయి ఉన్న కుళాయి కనెక్షన్ల తొలగింపు కార్యక్రమాన్ని మంగళవారం నుండి ప్రారంభించారు. నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ సత్యనారాయణ ఈ సందర్భంగా మాట్లాడుతూ, నగరంలోని వాణిజ్య, నివాస గృహ యజమానులు తమపై పెండింగ్‌లో ఉన్న నీటి పన్ను మొత్తాన్ని తప్పనిసరిగా 2025 డిసెంబర్ 25వ తేదీలోగా చెల్లించాలని సూచించారు.

# పెరవలిలో పవన్ కళ్యాణ్ పర్యటన ఏర్పాట్లు పరిశీలన

- పెరవలిలో ఓవర్ హెడ్ రిజర్వాయర్ భూమి పూజకు రానున్న ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- భారీ బహిరంగ సభ నిర్వహణకు స్థలాన్ని పరిశీలించిన ఆర్డిఓ, ఇతర అధికారులు



**పెరవలి, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక తమ అధినేత ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కార్యక్రమాన్ని ఒక్కటన్నా నిర్వహించాలని పెరవలి మండల జనసైనికుల కల త్వరలో నెరవేరేలా ఉంది. పెరవలిలోని జలవనరులశాఖ కార్యాలయం వద్ద ఓవర్ హెడ్ రిజర్వాయర్ నిర్మాణానికి ఈ నెల 20 వ తేదీన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా భూమిపూజ నిర్వహిస్తారని తదుపరి భారీ బహిరంగ సభ ఉంటుందని అంచనాల మధ్య కొవ్వూరు ఆర్డీవో రాణి సుష్మిత డిసెంబర్ 16వ తేదీ మంగళవారం పెరవలి వచ్చి ఇరిగేషన్ కార్యాలయం వద్ద ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మించే స్థలాన్ని పరిశీలించారు.

తదుపరి రామకృష్ణ రైస్ మిల్లు ఎదురుగా పవన్ కళ్యాణ్ సభ నిర్వహించే అవకాశం ఉన్న ప్రదేశాన్ని పరిశీలించారు. తదుపరి హెలిప్యాడ్ కు అనువుగా అవకాశముండే ప్రదేశాన్ని పరిశీలించారు. తణుకు ఉమెన్స్ కాలేజీ ఎదురుగా గతంలో నిర్మించిన హేలీప్యాడ్ ను వినియోగించు కోవచ్చా లేదా అని ఆరాతీసి ఆ హెలిపాడ్ ను పరిశీలించారు. రిజర్వాయర్ నిర్మాణం, సభ నిర్వహణకు అవసరమైన స్థలాల్ని ఆర్డబ్ల్యూఎస్, రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ కే నిరంజన్, సర్వేయర్ గోపాలకృష్ణ, ఎంపీడీవో కేయూఆర్ఎల్ పద్మజ, నిడదవోలు సర్కిల్ ఇన్స్పెక్టర్, పెరవలి ఎస్సై వెంకటేశ్వరావు, ఆర్ డబ్ల్యూఎస్ ఈఈ బి.వి.గిరి, డీఈ శ్రీనివాస బాబు, ఏఈ సాయికుమార్, జల వనరుల శాఖ ఏఈ ఎన్. బాలమురళి, పెరవలి పంచాయతీ కార్యదర్శి ఆకుల లక్ష్మీనారాయణ, సర్వేయర్ లావణ్య, విఆర్ఓ సొంగారాజు, ఖండవల్లి పంచాయతీ కార్యదర్శి చక్రవర్తి, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు పిప్పర రవికుమార్, జనసేన నాయకులు నందిప శ్రీనివాస చక్రవర్తి, సంగీత నాగు, అనుకూల శ్రీనివాస్, కన్స్ట్రక్షన్ కంపెనీ మేఘ డీజీఎం వాసు, ఇతర కూటమి నాయకులు ఉన్నారు.

# 21న పల్స్‌పోలియో

- డిప్యూటి డిఎం & హెచ్ఓ డా.ప్రశాంతి

**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ఈ నెల 21న పల్స్‌పోలియో కార్యక్రమాన్ని రాష్ట్ర, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఆదేశాల మేరకు నిర్వహించనున్నట్లు పెద్దాపురం డివిజన్ డిప్యూటి డిఎం & హెచ్ఓ డా.ప్రశాంతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ డిశంబర్ 21న పోలియో డే సందర్భంగా డివిజన్ వ్యాప్తంగా బూత్‌ల స్థాయిలో పోలియో చుక్కలు వేస్తారని, ఆ రోజు పోలియో చుక్కలు వేయించుకోలేని పిల్లలకు 22, 23 తేదిలలో వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వచ్చి వేయడం జరుగుతుందని, మురికి వాడలు, సంచార



జాతులు, నిర్మాణ స్థలాలు, ఇటుకబట్టీలు ఉన్న ప్రాంతాలలో చిన్నారులకు పోలియో చుక్కలు వేయడానికి మొబైల్ బృందాలు వేయడం జరుగుతుందని, అలాగే బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్‌లు, పర్యాటక ప్రాంతాలు, ట్రాన్సిట్‌బూత్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని, డిప్యూటి డిఎం & హెచ్ఓ డా.ప్రశాంతి తెలిపారు.

0–5 సం.ల వయసు గల పిల్లలు సుమారు 75,543 మంది ఉన్నారని, వీరికి పోలియో చుక్కలు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది వేయడం జరుగుతుందని, కావున తల్లితండ్రులు ఈ విషయం గమనించాలని ఆమె కోరారు.

# అర్జి బాలకృష్ణకు కమిషనర్ అభినందనలు



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ఏషియన్ ఓపెన్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్-2025లో కాంస్య పతకాన్ని సాధించిన అర్జి బాలకృష్ణకు కమిషనర్ రాహుల్ మీనా అభినందనలు తెలిపారు. రాజమండ్రి రూరల్ ధవళేశ్వరం గ్రామానికి చెందిన అర్జి బాలకృష్ణ.. మున్సిపాలిటీలో సిల్ట్ పనులు చేసుకుంటూనే, టర్కీలో జరిగిన అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలలో సత్తా చాటాడు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ కార్యాలయంలోని ఆయన ఛాంబర్లో బాలకృష్ణను కమిషనర్ ఘనంగా సన్మానించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. అర్జి బాలకృష్ణ 74 కేజీల విభాగం స్క్వాడ్ లో బ్రాంజ్ మెడల్ సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. మన రాష్ట్రానికి, అటు దేశానికి ఇది గర్వకారణమన్నారు. రానున్న రోజుల్లో బాలకృష్ణ మరిన్ని ప్రపంచ పోటీలలో పాల్గొని విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంహెచ్ఓ వినూత్న, శానిటరి సూపర్ వైజర్ శ్రీనివాస్, శానిటరి ఇన్స్ పెక్టర్ ధనరాజ్ పాల్గొన్నారు.

## కాకినాడ జిల్లా అధ్యక్షుడిగా రెండవసారి నియమితులైన జ్యోతుల నవీన్



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా రెండోసారి మళ్లీ ఆయనకే అవకాశం కల్పించిన తెలుగుదేశం పార్టీ అధిష్టానం మంగళవారం సాయంత్రం స్థానిక రావులమ్మ అమ్మవారి ఆలయం వద్ద జ్యోతుల నవీన్ ప్రత్యేక పూజలు నిర్వహించి అభిమానుల కోలాహలం మధ్య కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అభిమానులు మందు గుండు సామాగ్రితో జై జై నినాదాలతో ఆ ప్రాంతమంతా హోరు ఎక్కించారు. తెలుగుదేశం పార్టీ జగ్గంపేట నియోజకవర్గ నాయకులు అందరూ విచ్చేసి ఆయనను పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ అధిష్టానం నుంచి మళ్లీ నాకు రెండోసారి జిల్లా టిడిపి అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన టిడిపి అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కి జిల్లా టిడిపి నాయకులు అందరికీ నా దైవం నా తండ్రి జ్యోతుల నెహ్రూకి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని పార్టీని మరింత బలోపేతం చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం జెండా రెపరెపలాడే విధంగా పనిచేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అడపా భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణి బాబు, తోట రవి, వీరం రెడ్డి కాశి బాబు, కొత్త కొండబాబు, పాంద్రంగి రాంబాబు, పైడిపాల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కింద్రకాలనీలో సాగుచేస్తున్న ప్రకృతి వ్యవసాయం సందర్శించిన అధికారులు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని కింద్ర కాలనీలో సాగుచేస్తున్న ప్రకృతి వ్యవసాయంను అగ్రికల్చర్, ప్రకృతి వ్యవసాయం సిబ్బంది పరిశీలించారు. మంగళవారం అడ్డతీగల, రాజావమ్మంగి మండలంలో ప్రకృతి వ్యవసాయంప్రాజెక్ట్ లో పని చేస్తున్న సిబ్బందికి కింద్ర కాలనీ గ్రామంలో గంపా నాగరాజు ప్రకృతి వ్యవసాయ విధానములో చేస్తున్న సమికృత వ్యవసాయ విధానాన్ని అధికారులు సిబ్బందికి వివరించారు. ఎటిఎం ఏ గ్రేడ్ మోడల్ (5 –10 రకాల కూరగాయలు మిశ్రమ పద్ధతిలో పండించడం ), చేపల పెంపకం, డ్రాగెన్ ఫ్రూట్, అవకడో, సీతపాలెం పండ్ల తోటలు పరిశీలించారు.

అనంతరం ఇంపుట్స్ ఘన జీవామృతం, ద్రవ జీమృతం, కాషాయలు తయారీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా డీపీఎం భాస్కర్ రావు,డి ఎల్ పీఎం శ్రీనివాస్ , పి ఈ కొండా,ఎన్ ఎఫ్ ఏ గంగరాజు,బాబాజీ, డీటీటీ ఎస్, మండలంలో ఉన్న అగ్రికల్చర్ ,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది హాజరయ్యారు.

సూర్య www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678
అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# ఖరీఫ్ 2025- 26లో ధాన్యం సేకరణలో రికార్డు - రైతులకు వేగవంతమైన చెల్లింపులు

**– 85 శాతం చెల్లింపులు 24 గంటల్లో**

**రైతుల ఖాతాకు జమ – జేసీ మేఘా స్వరూప్**



**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** ఖరీఫ్ 2025 – 26 సీజన్‌లో మునుపెన్నడూ లేని విధంగా తూర్పు గోదావరి జిల్లాలో ధాన్యం సేకరణ విజయవంతంగా కొనసాగుతోందని సంయుక్త కలెక్టర్ వై. మేఘ స్వరూప్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ద్వారా 16 డిసెంబర్ 2025 నాటికి జిల్లాలో 42,977 రైతుల నుండి 770.74కోట్ల రూపాయల విలువ చేసే 3,25,345 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించటం జరిగిందని పేర్కొన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 37,308 రైతులకు రూ.659.76 కోట్లను చెల్లించటం జరిగిందని, వీటిలో 85 శాతం చెల్లింపులు 24 గంటల లోపే రైతుల ఖాతాల్లో జమయ్యాయని సంయుక్త కలెక్టర్ తెలిపారు. మిగిలిన రూ.110.99 కోట్లను ఈరోజు తదుపరి బ్యాంకు బ్యాచ్ ప్రాసెస్ ద్వారా రైతుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. రైతులు తమ ధాన్య విక్రయంలో ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటే జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ : 83094 87151 ను సంప్రదించాలని సూచించారు. రైతులకు మద్దతు ధర అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో నిబద్ధతతో చర్యలు తీసుకుంటోందని జేసీ మేఘ స్వరూప్ తెలిపారు. గోనె సంచులు, రవాణా వాహనాలు, టార్పాలిన్లు వంటి మౌలిక సదుపాయాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. జిల్లాలో 212 ధాన్య సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులు దళారులను ఆశ్రయించి తక్కువ ధరలకు నష్టపోకుండా, ప్రభుత్వ సేకరణ కేంద్రాల ద్వారానే తమ ధాన్యాన్ని విక్రయించాలని కోరారు.

అదే సమయంలో రాష్ట్ర స్థాయిలో ఖరీఫ్ 2025–26 సీజన్‌లో 16 డిసెంబర్ 2025 నాటికి 3,96,854 రైతుల నుండి 25.04 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రూ.5,938.20 కోట్ల విలువకు సేకరించటం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు 3,79,538 రైతులకు రూ.5,682.77 కోట్లను చెల్లి చటం జరిగిందని, వీటిలో 97 శాతం చెల్లి ంపులు 24 గంటల లోపే పూర్తయ్యాయని పేర్కొన్నారు. ఇది రాష్ట్ర చరిత్రలోనే ఒక గొప్ప మైలురాయిగా నిలుస్తుందని మేఘా స్వరూప్ తెలిపారు.

# వైద్య కళాశాలల ప్రవేటీకరణపై 18న రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు

**– 27న సామర్లకోటలో సీపీఐ వందేళ్ళ పండుగ ముగింపు సభ**

**– సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు**



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** ఈ నెల 18 న వైద్య కళాశాలల ప్రవేటీకరణపై సీపీఐ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమాలలో పార్టీ శ్రేణులు, రైతులు, విద్యార్థులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం స్థానిక సామర్లకోట సీపీఐ కార్యాలయంలో మదగల రమణ అధ్యక్షతన పెద్దాపురం నియోజక వర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తాటిపాక మధు మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు నిరసనగా 17 మెడికల్ కాలేజీల వద్ద ఈ నెల 18న భారీఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్పొరేట్ వర్గాలకు మేలు చేసేందుకే పీపీపీ విధానం తీసుకొచ్చి పేద, మధ్య తరగతి ప్రజలకు వైద్యం దూరం చేస్తున్నారన్నారు.

అధికారంలోకి వచ్చిన వెంటనే ఇళ్లు లేని పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇస్తామని హామీని చంద్రబాబు విస్మరించారని విమర్శించారు. పేదలకు ఇళ్ళ స్థలాలు ఇచ్చే వరకు ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు. ఈ నెల 26వ తేదీకి సీపీఐ 100 సంవత్సరాలు పూర్తిచేసుకొని 101 సంవత్సరంలోకి అడుగుపెట్టబోతున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా గ్రామాల్లో, పట్టణాల్లో వార్డులో సీపీఐ పతాకాలను ఆవిష్కరించడం జరుగుతుందని అన్నారు కాకినాడ శత వసంత ముగింపు సభ సామర్లకోటలో 27 న జరగనుందని అన్నారు. ఆ సభలో పార్టీ సీనియర్‌లకు సన్మానం చేస్తామని మధు తెలిపారు నరేంద్రమోడీ అనుసరిస్తున్న కార్పోరేట్ అనుకూల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రతినబూనుతూ భారీస్థాయిలో ప్రదర్శనలు, సభలు, సమావేశాలు నిర్వహించబోతున్నట్లు తెలిపారు. జనవరి 18 న 5 లక్షల మంది పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులతో ఖమ్మంలో శతవార్షిక బహిరంగ సభ నిర్వహించబోతున్నట్లు తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటం దగ్గర నుంచి అనేక ప్రజా సమస్యల కోసం విరోచితంగా పోరాడిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి ఉందని గుర్తు చేశారు. ఇంకా ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కె బోడకొండ, సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు పి సత్యనారాయణ, జిల్లా నాయకులు మదగల రమణ, అర్జున రావు, సూరిబాబు, చిట్టిబాబు, బి లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో విజయవంతనికి సన్నాహక సమావేశం





**పెరవలి, మేజర్ న్యూస్ :** పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అనుగుణంగా పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోఉన్న అంగన్వాడీ కార్యకర్తలు ఆశా కార్యకర్తలు, క్షేత్రస్థాయిలో ఉన్న ఆరోగ్య సిబ్బంది అందరికీ డిసెంబర్ 16వ తేదీ మంగళవారం పెరవలి మండల ప్రజా పరిషత్ ఆఫీస్ మీటింగ్ హాల్ నందు పల్స్ పోలియో కార్యక్రమంపై ట్రైనింగ్‌తో కూడిన శిక్షణా శిబిరాన్ని నిర్వహించారు. డిసెంబర్ 21వ తేదీ పోలియో ఆదివారం జరగబోయే కార్యక్రమంలో 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ రెండుచుక్కలు పోలియో చుక్కలు వేయాలని, పల్స్ పోలియో ప్రోగ్రాంకు ట్రైనింగు ఇవ్వటమైనది అని ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ రాజనాల ప్రసాద్ తెలియజేశారు.

పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 5 సంవత్సరాలలోపు పిల్లలు 5320 ఉన్నారని వారికి పల్స్ పోలియో బూతులు 31 మరియు ఒక మొబైల్ బూతు ఏర్పాటు చేయడమైనది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి కె.ఉమా రాజ్యలక్ష్మి పద్మజ, మండల విద్యాధికారి షేక్ సూర్జన్, యం.ఇ.ఓ 2 బి బాలసుబ్రమణ్యం, సి.డి.పి.ఓ యం.ఆశ రోహిణి, అంగన్వాడి సూపర్వైజర్ హసీనా, సూపర్వైజర్ ఉంగట రాజేష్ బాబు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మురళి కొండ అభివృద్ధికి రూ.2.50 కోట్లు



**– బొమ్మూరు పరిధిలో రూ.3 కోట్లతో 11 అభివృద్ధి పనులు ప్రారంభం**

**– మురళి కొండ రూపురేఖలు మారుస్తూ పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు**

**– 2026 మార్చి చివరిలోపు పనుల పూర్తి లక్ష్యం**

**– ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి**

**రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ :** మురళి కొండ ప్రాంత రూపురేఖలు పూర్తిగా మారేలా పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. మంగళవారం బొమ్మూరు పరిధిలో చేపట్టనున్న అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ 2014 – 19 మధ్య కొన్ని అభివృద్ధి పనులు చేపట్టామని, 2019 – 24 మధ్యకాలంలో పనులు నిలిచిపోయినా, తిరిగి మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వేగంగా అభివృద్ధి పనులు ప్రారంభించామని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో మరిన్ని నిధులు సమకూర్చి అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు.

ఇప్పటికే రూరల్ పరిధిలో ఉపాధి హామీ పథకం కింద మధురానగర్‌లో రూ.1.50 కోట్లు, నేతాజీ నగర్‌లో రూ.1 కోటి వ్యయంతో పలు పనులు పూర్తి చేశామని తెలిపారు. ఇప్పుడు మరో రూ.3 కోట్లతో కొత్త పనులు చేపట్టనున్నామని, అందులో మురళి కొండ ప్రాంతానికే రూ.2.5 కోట్లు ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. మొత్తం 11 పనుల ద్వారా రోడ్లు, కాలువలు తదితర మౌలిక వసతుల అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. వెంకటేశ్వర నగర్‌కు రూ.13 లక్షలు, ప్రశాంతి నగర్ చెరువు గట్టుకు రూ.12 లక్షలు, పాత బొమ్మూరు%–% మధురానగర్ ప్రాంతాలకు రూ.25 లక్షలతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ పనులన్నీ మార్చి చివరి నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు.

ప్రధాన డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, అవసరమైతే రుడా లేదా ఇతర గ్రాంట్ల ద్వారా పనులు చేపడతామని పేర్కొన్నారు. సాటిలైట్ సిటీ%–%పాత బొమ్మూరు కలుపుతూ రూ.1 కోటితో డ్రెయిన్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే రానున్న పుష్కరాల నాటికి ఈ ప్రధాన మార్గంలో 60 అడుగుల వెడల్పుతో రహదారి నిర్మాణంపై ఆలోచన చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఆర్మ్ స్ట్రాంగ్, తహసిల్దార్ శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు రూరల్ మత్స్యేటి ప్రసాద్, మజ్జి పద్మావతి, కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ పందూరి అప్పారావు, తలారి మూర్తి, నిమ్మలపూడి రామకృష్ణ, భీమరశెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణ ంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నందు మండలస్థాయి సైన్స్ ఎగ్జిబి షన్ ప్రారంభం కానున్నట్లు ఇన్‌చార్జి డివైఈఓ మరియు మండల విద్యాశాఖాధికారి ఈరంకి ప్రభాకరశర్మ ఒక ప్రకటనలో భాగంగా తెలి పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దా పురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) పాల్గొని ప్రారంభించనున్నారని, ఈ కార్యక్ర మంలో అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొననున్నారని ఎంఈఓ తెలిపారు.

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం...




**పిఠాపురం, మేజర్ న్యూస్ :** బాల్య వివాహ్ ముక్త్ భారత్ 100 రోజుల కాంపెయిన్‌లో భాగంగా కాకినాడ జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సి హెచ్ లక్ష్మి ఆదేశాల మేరకు... జిల్లా బాలల పరిరక్షణ విభాగం మరియు ఐసిడియస్ ప్రాజెక్ట్ పిఠాపురం సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక పిఠాపురం ఆర్‌ఆర్ బి హెచ్‌ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు బాల్య వివాహ ముక్త భారత్ మరియు పోక్సో చట్టం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఐసిడిఎస్ సిడిపివో సిహెచ్ ఎస్ కే దుర్గాదేవి మాట్లాడుతూ... బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం అమ్మాయికి 18 సంవత్సరాలు పూర్తి కాకుండా మరియు అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండకుండా వివాహం చేయరాదని, బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారం మరియు నేరమని, బాల్య వివాహాలు బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం మరియు అభివృద్ధికి ఆటంకమే కాకుండా వారి కలలను సాకారం చేసుకునే అవకాశాలను దూరం చేస్తుందని,

ఎవరైనా బాల్య వివాహాలను ప్రోత్సహించినా, సహకరించినా లేదా వివాహం చేసినా బాల్య వివాహ నిషేధ చట్టం2006 ప్రకారం లేదా పోక్సో చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిసినా లేదా చూసినా చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కి ఉమెన్ హెల్ప్ లైన్ 181,పోలీస్ డయల్ 112 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి దుర్గారాణి మాట్లాడుతూ... పోక్సో చట్టం 18 సంవత్సరాల లోపు పిల్లలందరిని లైంగిక వేధింపులు, లైంగిక దాడి మరియు లైంగిక దోపిడీ నుండి రక్షిస్తుందని, బాలలపై లైంగిక వేధింపులు, లైంగిక దాడి, అశ్లీలత వంటి తీవ్రమైన నేరాలను ఈ చట్టం ద్వారా ఎదుర్కోవచ్చని, ఆకతాయిల మాటలకు, ప్రలోభాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని, ఎవరైనా ప్రేమ పేరుతో వేధించినా లేదా అసభ్యంగా ప్రవర్తించినా అందరికి వినిపడేలా గట్టిగ కేకలు వేయాలని సూచించారు. ఆడపిల్లల భద్రత వారి చేతుల్లోనే ఉందని, ఎవరైనా బహుమతులు ఇచ్చినా తీసుకోరాదని, తమను తాము రక్షించుకోవలసిన బాధ్యత కూడా వారిపై ఉందన్నారు. విద్యార్థులతో బాల్య వివాహ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, క్రాఫ్ కోఆర్డినేటర్ బి. కుమారి, ఐసిడియస్ సూపర్ వైజర్లు వీరలక్ష్మి, సారమ్మ, మానసాదేవీ, దేవకుమారి, స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చట్టంపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

## – పిఠాపురం పట్టణ ఎస్సై వి.మణికుమార్

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** వివిధ చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని పిఠాపురం పట్టణ ఎస్సై వి. మణికుమార్ అన్నారు. పిఠాపురం శ్రీ ఐటిఐ కళాశాల విద్యార్థులకు మంగళవారం వివిధ అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ... సైబర్ క్రైమ్, ఆన్‌లైన్ బెట్టింగ్స్ మరియు సెల్‌ఫోన్ వినియోగం వల్ల కలిగే నష్టాలను తెలియజేశారు. డ్రగ్స్ వినియోగం మరియు దాని దుష్ప్రభావాలు, డ్రగ్స్ వల్ల వ్యక్తిగత జీవితం, కుటుంబం మరియు సమాజంపై పడే ప్రతికూల ప్రభావాలు, అలాగే డ్రగ్స్ కారణంగా జరుగుతున్న నేరాల గురించి వివరించారు. ట్రాఫిక్ నియమాలు మరియు నిబంధనలు – రోడ్డుపై పాటించవలసిన జాగ్రత్తలు, రహదారి భద్రత, ట్రాఫిక్ రూల్స్ పాటించడం వల్ల ప్రమాదాలు ఎలా నివారించవచ్చో విద్యార్థులకు తెలియజేశారు. క్రమశిక్షణ (డిసిప్లిన్) మరియు ఫోక్సో చట్టం, విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాల్సిన అవసరం, మహిళలు మరియు పిల్లల పట్ల గౌరవభావంతో ప్రవర్తించాల్సిన



బాధ్యత, చట్టం ప్రకారం మైనర్లపై లైంగిక నేరాలు తీవ్రమైన నేరాలుగా పరిగణించబడతాయని, అలాంటి నేరాలకు సంబంధించి కఠినమైన శిక్షలు మరియు జైలు శిక్షలు విధించబడతాయని విద్యార్థులకు స్పష్టం చేశారు. విద్యార్థులు చట్టపరమైన అవగాహనతో పాటు బాధ్యతాయుతమైన ప్రవర్తనను అలవర్చుకుని, మంచి భవిష్యత్తు వైపు అడుగులు వేయాలని సూచించారు.

# డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ టీడీపీ సారథిగా గుత్తుల సాయి

## పార్టీ శ్రేణుల్లో నవోత్సాహం

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్యబ్యూరో :** డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా గుత్తుల సాయిని పార్టీ అధిష్ఠానం నియమించింది. సుదీర్ఘ రాజకీయ అనుభవం,అన్ని వర్గాల ప్రజలతో సత్సంబంధాలు కలిగిన గుత్తుల సాయికి ఈ కీలక బాధ్యతలను అప్పగిం చడంపై జిల్లా పార్టీ శ్రేణుల్లో నూతనోత్తేజం, హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

**నిబద్ధత, నిస్వార్థ సేవకు దక్కిన గౌరవం**

ముమ్మిడివరం మండలం గాడిలంక గ్రామానికి చెందిన గుత్తుల సాయి, రాజకీయాలలో తన ప్రస్థానాన్ని అట్టడుగు స్థాయి నుంచి ప్రారంభించి, అంచెలంచెలుగాఎదిగారు.గ్రామస్థాయి నాయకత్వం: గాడిలంక సర్పంచ్‌గా గ్రామాభివృద్ధికి నిస్వార్థంగా కృషి చేశారు

మండల, జిల్లా సేవలు: ముమ్మిడివరం ఎంపీపీగా, ఆపై పి.గన్నవరం జడ్పీటీసీగా పనిచేసి, స్థానిక సమస్యలపై తనకున్న పట్టును, ప్రజా సేవపై తన నిబద్ధతను నిరూపించుకున్నారు.



గుత్తుల సాయికి రాజకీయాలపై పూర్తి అవగాహన ఉండడం, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా పేరుపొందడం ఆయనకు ఈ పదవి దక్కడానికి ప్రధాన కారణంగా నిలుస్తోంది .సత్సంబంధాలతో సమన్వయ సారథ్యం.అన్ని సామాజిక వర్గాల ప్రజలు, పేర్కొంటున్నారు. పార్టీ కేడర్‌తో అద్భుతమైన సత్సంబంధాలు కలిగి ఉండడం గుత్తుల సాయి యొక్క ప్రత్యేకత. జిల్లా అధ్యక్షుడిగా ఆయన నియామకం, పార్టీకి మరింత బలాన్ని చేకూర్చి, రాబోయే ఎన్నికల్లో జిల్లాలో పార్టీ పటిష్ఠతకు దోహదపడుతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

గుత్తుల సాయి నాయకత్వంలో కోనసీమ జిల్లాలో టీడీపీ కొత్త ఉత్సాహంతో, కొత్త వ్యూహాలతో ముందుకు సాగుతుందని, నియోజకవర్గాల మధ్య సమన్వయం మరింతమెరుగుపడుతుందని పార్టీ వర్గాలు విశ్వాసం వ్యక్తంచేస్తున్నాయి. ఆయన నియామకం తెలుగుదేశం పార్టీకి కొత్త ఉత్తేజాన్ని, విజయకాంక్షను ఇస్తుందనడంలో సందేహం లేదు.

# వెంకన్న నిత్యాన్నదాన పథకానికి విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి నిత్య అన్నదాన పథకానికి మంగళవారం అనకాపల్లి జిల్లా చోడవరం మండలం, బాలాజీ నగర్ కు చెందిన శ్రీనాధు శ్రీరామ్ కిరణ్, వారి కుటుంబ సభ్యులు రూ.64 వేలు విరాళంగా సమర్పించారు. వీరికి అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. దాతలకు చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, సూపర్డెంట్ రాంబాబు స్వామివారి చిత్రపటాన్ని అందించారు.

# ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో రాజయోగాపై అవగాహన కార్యక్రమం




కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక సాంబమూర్తి నగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ & పి.జి. కళాశాలలో బ్రహ్మకుమారిస్ వారిచే ప్రత్యేకంగా రాజయోగ ఆవశ్యకత, అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జి. కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.యల్ నాయుడు మాట్లాడుతూ ప్రస్తుతం చిన్న నుంచి పెద్ద వరకు అధిక ఒత్తిడితో సతమతమవుతున్నారు. విద్య, ఉద్యోగ వ్యాపారాల వల్ల శారీరక, మానసిక ఒత్తిడి ఎక్కువ అవుతుందని, సమతుల్య జీవన విధానం అలవరచుకోవడం అవసరమని అన్నారు. ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కరుణ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా డిసెంబర్ 21వ తేదిన ప్రపంచ ధ్యాన దినోత్సవం జరుపుకోవడానికి తయారుగావుందని, ఇందులో భాగంగా డిసెంబర్ 21 అనగా ఆదివారం వివేకానంద పార్కు వేదికగా ఐక్యంగా ధ్యానం జరుగబోతుందని ఆమె తెలిపారు. నిరాస, నిస్పృహకు గురై జీవితాన్ని చేతులారా నాశనం చేసుకుంటున్న యువతకు చెడు ఆలోచనల నుంచి బయటకు రావటానికి ధ్యానం, యోగా సహకరిస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ రాజయోగిని బి.కె. స్వరూపదేవి పాల్గొని, రాజయోగ ఎప్పుడైనా, ఎలాగైనా, ఎక్కడైనా చేయుటకు అవకాశం కల్పిస్తున్న సులువైన ప్రక్రియ అని అన్నారు. మనిషి రోజుకు 30 వేల వరకు ఆలోచనలు చేస్తుంటారని, ఒత్తిడిలో వున్నప్పుడు అది 60 నుంచి 80 వేల వరకు చేరి, శరీరంలో అసమతుల్యలతకు దోహదం చేస్తుందని అన్నారు. మానవుని బాహ్యంతరమే కాకుండా అంతర్గతం కూడా స్వచ్ఛంగా చేసుకునేందుకు రాజయోగ సులభతరమైన మార్గమని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఎ.నీరజ, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్స్ పి.సురేఖ దేవి, బ్రహ్మకుమారిస్ సభ్యులు మరియు అధిక సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

## గోపి పుట్టినరోజు పురస్కరించుకొని రోగులకు భోజనం పంపిణీ



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ఏలేశ్వరం పట్టణ తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు,కౌన్సిలర్ బొద్దిరెడ్డి గోపి పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు మైరాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో భోజనం ప్యాకెట్లను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మైరాల నాగేశ్వరరావు మాట్లాడుతూ గోపి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, భగవంతుని దయతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మూది నారాయణస్వామి, కోణాల వెంకటరమణ, ఎండగుండి నాగబాబు, సిహెచ్ చైర్మన్ వాగు రాజేష్,సిహెచ్ వైస్ చైర్మన్ జొన్నాడ వీరబాబు, బుగతా శ్రీను,గొల్లపూడి త్రిమూర్తులు, పలివెల శ్రీనివాస్,పెండ్యాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాలలో ధనుర్మాస మహోత్సవాలు ప్రారంభం






**ఆత్రేయపురం, మేజర్ న్యూస్:** కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామివారి ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ర్యాలీ జగన్మోహిని కేశవస్వామి ఆలయాలలో మంగళవారం ధనుర్మాస మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు గౌతమి గోదావరి నది నుంచి తీర్థక బింది ద్వారా జలాన్ని సంగ్రహించి ఆలయానికి మేళతాళాలతో శాస్త్రోక్తంగా తీసుకొచ్చారు. నెల రోజుల పాటు ఈ ధనుర్మాసం ఉత్సవాలు, ప్రత్యేక పూజలు జరగనున్నాయి. భోగి పండగ రోజున ఆలయ ఆవరణలో శ్రీ గోదా రంగనాధుల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు తెలిపారు. వివిధ గ్రహదోషాల కారణంగా వివాహం ఆలస్యం అవుతున్న యువతి యువకులు ప్రత్యక్షంగా కళ్యాణోత్సవంలో పాల్గొంటే సర్వత్రమే వివాహం సిద్ధిస్తుందని ప్రతీతి. ఈ కళ్యాణోత్సవంలో పాల్గొనే భక్తులు ఆలయ కార్యాలయంలో సంప్రదించవలసిందిగా కోరారు. జిల్లాలోని ప్రసిద్ధిగాంచిన ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవస్వా మి ఆలయంలో కూడా ధనుర్మాస మహో త్సవాలు నేటి నుండి ప్రారంభించారు. అలాగే మండల కేంద్రమైన ఆత్రేయపురంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో ఆలయ చైర్మన్ వ్యవస్థాపకులు పాతపాటి వెంకట సత్యనారా యణ రాజు (రమణ రాజు), రాజ్యలక్ష్మి దంపతులు; పర్యవేక్షణ ప్రధాన అర్చకులు వాడపల్లి పవన తేజ పెద్దింటి చర్చు కుమార్‌లు, ఆధ్వర్యంలో నేటి నుండి ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభించారు. అలాగే ఆత్రేయపురంలో అతి పురాతనమైన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామివారి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు టీటీడీ వేద పండితులు వాడపల్లి జనార్ధన ఆచార్యులు, అనంత కుమార్ ఆచార్యులు, నేతృత్వంలో ధనుర్మాస ప్రత్యేక పూజలు ప్రారంభించారు. గ్రూపు దేవాలయాల ఆధ్వర్యంలో అయా ఆలయాల్లో ధర్మమాసం పూజలు గోదా దేవి కళ్యాణానికి ఏర్పాట్లు చేస్తున్నారు. చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, ఆలయ కార్యనిర్వ హణాధికారి భాగవతుల వెంకటరమణ మూర్తి, ఆలయ చైర్మన్ మెర్ల నాగేశ్వరరావు, ఈ ఆలయాల్లో సైతం జనవరి 14న భోగి రోజు బుధ వారం గోదా శ్రీ రంగనాథుల కళ్యాణోత్సవాలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## చేపల చెరువులు వేలం పాట

**గోపాలపురం, మేజర్ న్యూస్ :** గ్రామాల అభివృద్ధికి వనరులే కీలకమని కొవ్వూరుపాడు పంచాయతీ సర్పంచ్ చిలకా లక్ష్మణ స్వామి అన్నారు మండలంలోని కొవ్వూరుపాడు గ్రామపంచాయతీ పరిధిలోని బసవకుంట, అమ్మ చెరువు, కొండాయి చెరువులకు మంగళవారం బహిరంగ వేలాన్ని నిర్వహించారు బసవకుంట చెరువుకు ప్రభుత్వ ఆదేశానుసారం 5,85,000 నిర్దేశించగా గ్రామానికి చెందిన వేగివాడ దుర్గారావు 6,19000 రూపాయలకు హెచ్చు పాటతో బసవ కుంట చెరువును దక్కించుకున్నారు.

అదే విధంగా అమ్మ చెరువుకు 4,08,000 రూపాయలకు ప్రభుత్వం ధర నిర్దేశించగా గ్రామానికి చెందిన వీగువాడ నాగేశ్వరరావు 5,17,000 రూపాయలకు హెచ్చుపాటతో అమ్మ చెరువును దక్కించుకున్నారు. కొండాయి చెరువ 7,95,000 రూపాయల ప్రభుత్వ ధరగా ప్రకటించగా పాటదారులెవరు బహిరంగ వేలంలో పాల్గొనేందుకు ముందుకు రాలేదు. దీంతో కొండాయి చెరువుకు వేలం ప్రక్రియ నిలుపుదల చేసినట్లు కార్యదర్శి ఎస్.కే.హమీద్ తెలిపారు. వేలంపాటలో పాల్గొన్న వారితో పదివేల రూపాయలు డిపాజిట్ కట్టించినట్లు తెలిపారు.

## పెరవలిలో పవన్ కళ్యాణ్ పర్యటన ఖరారు

**– సభవేదిక, హెలిపాడ్‌కు అనువైన స్థలం పరిశీలించిన మంత్రి దుర్గేష్**



**పెరవలి, మేజర్ న్యూస్ :** జనసేన అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పెరవలి పర్యటన ఖరారు అయిందని ఆంధ్రప్రదేశ్ పర్యాటక సినిమాటోగ్రఫీ మంత్రి దుర్గేష్ అన్నారు. డిసెంబర్ 20 వ తేదీన పెరవలిలో జరుగు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటన నిమిత్తం హెలిప్యాడ్ మరియు సభప్రాంగణంకు అనువైన స్థలాన్ని పరిశీలించడానికి డిసెంబర్ 16వ తేదీ మంగళవారం పెరవలి వచ్చిన మంత్రి కందుల దుర్గేష్ సభ ప్రాంగణం తదితర ఏర్పాట్లపై ఆర్డిఓతో ప్రభుత్వ అధికారులతో జనసేన నేతలతో చర్చించి వేదికకు అనువైన ప్రాంతాన్ని పరిశీలించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తూర్పుగోదావరి జిల్లాలో ఇదే తొలి పర్యటన కావడంతో అంచనాకు మించిన సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు సభకు తరలి వస్తారని వారు అందరికీ తగు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు ఆర్డిఓ రాణి సుస్మిత, కొవ్వూరు డి.ఎస్.పి జి దేవకుమార్, తాసిల్దార్ కే నిరంజన్, ఎంపీడీవో కేయుఆర్ఎల్ పద్మజ, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్ అధికారులు, మండల సర్వేయర్ గోపాల్ కృష్ణ, మేఘ కన్స్ట్రక్షన్స్ ప్రతినిధులు డీజీఎం వాసు, జనసేన నాయకులు పెప్పర్ రవికుమార్, ప్రత్తిపాటి ప్రసాద్ కుమార్, నందిప శ్రీనివాస చక్రవర్తి, నాగిరెడ్డి నాగేశ్వరరావు, రంకిరెడ్డి ప్రసాద్, కాకర్ల నాని, సంగీత నాగు, అనుకూల శ్రీనివాస్ ఇతర కూటమి నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు పుట్టినరోజు వేడుకలు



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** స్థానిక జేవియర్ అపార్ట్మెంట్‌లో జగ్గంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీను మణిబాబు పుట్టినరోజు వేడుకలు మండల తెలుగుదేశం పార్టీ, ఆయన అభిమానుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ పుట్టినరోజు వేడుకలకు అందుబాటులో లేని కారణంగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించారు. కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి మణి బాబుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జగ్గంపేట మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు జగ్గంపేట గ్రామంలోని కాపు సంక్షేమ సంఘం, తూర్పు కాపు సంక్షేమ సంఘం, శెట్టి బలిజ సంఘం, శ్రీకృష్ణ యాదవ సంఘం, పల్లపు వీధి రైతు కూలి సంఘం, షిరిడి సాయి టైలర్ అసోసియేషన్, విశ్వబ్రాహ్మణ సంఘం, మండల తెలుగు యువత, టిడిపి ఎస్సీ సెల్, టిడిపి బీసీ సెల్, ప్రైవేట్ కళాశాల యాజమాన్యం, ఉద్యోగులు,అన్ని సంఘాల వారు హాజరై కేకులు తెచ్చి కట్ చేయించి ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మణిబాబు మాట్లాడుతూ నాకు ఆశీస్సులు అందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని వైభవంగా పుట్టినరోజు వేడుక నిర్వహించిన టిడిపి శ్రేణులు అందరికీ నా అభిమానులు సోషల్ మీడియా ద్వారా, ప్రత్యక్షంగా పరోక్షంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, దేవరపల్లి మూర్తి, కొత్త కొండబాబు, పైడిపాల సూరిబాబు, పాంద్రంగి రాంబాబు, సత్తి సదాశివరెడ్డి, రాయి సాయి, పీల మహేష్, వేములకొండ జోగారావు, మీసాల చినబాబు, నండ్ల చిరంజీవి, గెద్దాడ సత్యవేణి, తులా రాము, వెలిశెట్టి బుజ్జి, వైభోగుల కొండబాబు యాదవ్, బందారు నాని, కురుమళ్ళ నాగేశ్వరరావు, నే దూరి గణేష్, సిరపు బాలు రెడ్డి, అల్లు అంజిబాబు, సాంబత్తుల చంద్రశేఖర్, నలమాటి ఆనంద్, వైభోగుల శ్రీనివాస్ యాదవ్, పీలా మణికంఠ, కోడూరి రమేష్, రీస్ రమణ, గొర్ల వీరబాబు, చెలికాని హరి గోపాల్, పలివెల ఏసు రాజు,ముక్క పాలు బాబు, తుమ్మల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## దళితుల పట్ల వివక్షత తగదు



ఆత్రేయపురం మేజర్ న్యూస్ చెట్టు పట్టా పథకంలో దళితులకు కొబ్బరి చెట్లు పెంచుకోమని ఇచ్చి కారణం లేకుండా తొలగిం చడం అన్యాయమని పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు మంగళవారం వారంతా లొల్లలాకుల వద్ద ఇరిగేషన్ కార్యాలయం ధర్నా నిర్వహించి ఏఈ సాయి మాధవ ప్రసన్న కు వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లొల్ల గ్రామములోని ఇరిగేషన్ కాలువ గట్టుపై 1987–88 కాలంలో తొమ్మిది మంది లబ్దిదారులకు చెట్టు – పట్టా పథకం ద్వారా మంజూరు చేసియున్నారు. మాదిగలకు జీవనోపాధి నిమిత్తమై మనిషికి ఒక్కంటికి 60 కొబ్బరి మొక్కలు వేసుకొని తద్వారా జీవనోపాధి పొందుట నిమిత్తం ఇచ్చియున్నారు. ఈ మధ్యకాలంలో ఇరిగేషన్ అధికారులు ఏవిధమైన నోటిసు ఇవ్వకుండా చెట్టు – పట్టా లబ్దిదారుల యొక్క మొక్కలను క్రేన్ సహాయంతో పీకి వేసినారు. లబ్దిదారులు ఇరిగేషన్ వారిని అడిగితే ప్రభుత్వం వారు ఆదేశాలు ద్వారా మొక్కలు తొలగించమన్నారు అని చెపుతు న్నారు. వాటిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా అగ్రకులాల వారికి కొమ్ముకాసి, ఆత్రేయపురం ఇరిగేషన్ జేఈ ఎటువంటి అధికారుల అనుమతులు లేకుండా పై నుండి ఆదేశాలు వచ్చాయి అనే తప్పుడు సమాచారంతో చెట్టు – పట్టా పథకం యొక్క లబ్దిదారులు అయిన మాదిగల చెట్లను మాత్రమే తొలగించారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి గంధం యాకోబు, ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్మర రాఘవ, ఎమ్మార్పీఎస్ నాయకులు నాగరాజు, ముప్పిడి రాజు, రాచర్ల అరుణ్, కొడమంచిలి చిరంజీవి,యార్గగడ్డ మమ్ము,లబ్దిదారులు అందరూ పాల్గొన్నారు.

## లక్ష్మీపురం గ్రామంలో నూతన పంచాయతీ భవనం నిర్మించాలి

**– మండల ఎంపీడీవో అధికారికి వినతి పత్రం అందించిన కణితి మధు**



**ఎటపాక,మేజర్‌న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం లక్ష్మీపురం పంచాయతీ నూతన భవనాన్ని నిర్మించాలని ఎటపాక మండలం ఎంపీడీవోకి మంగళవారం వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా కణితి మధు మాట్లాడుతూ లక్ష్మీపురం పంచాయతీ భవనం చాలా చిన్నదిగా ఉన్నదని లక్ష్మీపురం పంచాయతీ మరియు రావు గోపాలపురం పంచాయతీ ప్రజలు లక్ష్మీపురం సచివాలయ భవనం వద్దకు వారి అవసరాల నిమిత్తం రావడం జరుగుతుందని భవనం ఇరుకుగా ఉండటం వల్ల పంచాయతీల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని నూతన పంచాయతీ భవనం నిర్మించి పంచాయతీ ప్రజలకు ఇబ్బంది కలవకుండా చేయాలని కణతి మధు వినతి పత్రం అందిస్తూ కోరారు.ఎటపాక ఎంపీడీవో సంబంధిత పై అధికారులతో మాట్లాడి నూతన భవనం ఏర్పాటుకు సహకరిస్తారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ లక్ష్మీపురం నాయకులు, ఉండేటి రమేష్, బోప్పని దిలీప్, వేట్ట్ లక్ష్మయ్య, ఎర్రయ్య రాజు, పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లంకమాలపల్లిని సపరేట్ గ్రామపంచాయతీ చేయాలి

**– పెరవలి తాసిల్దార్‌కు వినతిపత్రం అందించిన గ్రామస్తులు**



**పెరవలి,మేజర్ న్యూస్ :** ఖండవల్లి గ్రామ పరిధిలో గల లంకమాలపల్లిని సపరేట్ గ్రామపంచాయితీగా ఏర్పాటు చేయాలని కోరుతూ డిసెంబర్ 16వ తేదీ మంగళవారం లంకమాలపల్లికి చెందిన నాయకులు పెరవలి తహసీల్దార్ కే నిరంజన్‌కు వినతిపత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖండవల్లి గ్రామ సర్పంచ్ పులిధిండి నాగరాజు, యంపిటిసి బొక్కే వెంకటేశ్వర్రావు, కుసుమె సూరిబాబు, నక్కా సత్తిపండు, బీర వెంకటేశ్వర్రావు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# 21న పోలియో చుక్కలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**– ఐటీడీఏ పిఓ స్మరణ్ రాజ్**



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** పోలియో నిర్మూలన కొరకు ఏజెన్సీ ప్రాంతంలోని ప్రతి గ్రామంలో పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని ఈనెల 21వ తేదీన ఏర్పాటు చేయడం జరిగిందని, ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ విజ్ఞప్తి చేసారు. స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో రంపచోడవరం, చింతూరు డివిజన్ ల పరిధిలోని 11 మండలాలకు సంబంధించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సి హెచ్ ఓ లు, హెచ్ వి లతో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీ ఆదివారం ఉదయం 7 గంటల నుండి సాయంకాలం ఐదు గంటల వరకు జీరో టు ఐదేళ్లు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసే విధంగా ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. రంపచోడవరం, చింతూరు డివిజన్లో 29 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో రెండు లక్షల 32వేల 465 మంది ప్రజలకు సంబంధించిన 18 వేల 164 మంది ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు 32వేల 560 డోసులు, అదేవిధంగా 1525 వైల్స్ పోలియో చుక్కలు సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. ఈనెల 21వ తేదీ ఆదివారం ఐదు సంవత్సరాలలోపు బాల బాలికలకు పోలియో చుక్కలు వేయుటకు 591 బూతులు, 75 రూట్లు, 28 మొబైల్ టీములు, 8 పాయింట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈనెల 21 తేదీన అంగన్వాడీ కేంద్రాలలో, పాఠశాలలలో, బస్టాండ్లలో అదేవిధంగా జనాభా ఎక్కువగా ఎక్కడ ఉంటే అక్కడ పోలియో చుక్కలు చిన్నపిల్లలకు వేయాలన్నారు. పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేసే విధంగా వివిధ శాఖల అధికారులు, సిబ్బందిని భాగస్వామ్యం చేయడం జరుగుతుందన్నారు. కొన్ని ప్రాంతాలలో పోలియో చుక్కలు వేయడానికి పవర్ సప్లై ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా ఈనెల 22, 23 తేదీ ల్లో రెండు రోజులు పాటు అన్ని గ్రామాలలో ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేసింది లేనిది తెలుసుకొని పోలియో చుక్కలు వేయని చిన్నపిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ పి.సరిత, డాక్టర్ జాన్సన్, ప్రసన్న దత్త, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సిహెచ్ఓలు, హెచ్విలు, కార్యాలయం సిబ్బంది బి.మార్గదర్శి, దిలీప్, జ్యోతి రాజు, ఏ.ప్రసాద్ రావు, వై.వి.సత్య నారాయణ పాల్గొన్నారు.

# హెల్పింగ్ హాండ్స్ సేవా సంస్థ సేవలు మరింత అభివృద్ధి చెందాలి

**గోపాలపురం, మేజర్ న్యూస్ :** దొండపూడి హెల్పింగ్ హాండ్స్ సేవా సంస్థ సేవలు ప్రశంసనీయమని దాత గోపాల్ మెడికల్ షాప్ యజమాని గోపాల్ సూర్యలక్ష్మి దంపతులు అన్నారు. హెల్పింగ్ హాండ్స్ సేవా సంస్థ సేవలను గుర్తించి సంస్థ సభ్యులు దాత గోపాల్ మెడికల్ షాప్ యజమాని గోపాల్ సూర్యలక్ష్మి దంపతుల లక్ష రూపాయలు విలువచేసి ఆక్సిజన్ కాన్సన్ట్రేషన్ యంత్రాన్ని సంస్థ సభ్యులకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా గోపాల్ దంపతులు మాట్లాడుతూ దొండపూడి పరిసర ప్రాంతాల్లో హెల్పింగ్ హాండ్స్ సభ్యులు చేస్తున్న సేవలకు వెలకట్టలేమన్నారు. ఆ సంస్థలో సభ్యులుగా ఉన్నందుకు తానే ఎంతో గర్వపడుతున్నానన్నారు. సమాజంలో అటు ఆరోగ్యం ఇటు విద్య పరంగా ఇబ్బందుల్లో ఉన్నవారిని గుర్తించి వారికి అన్ని రకాల సేవలు సంస్థ సభ్యులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అందిస్తున్నారనీ కోవిడ్ 19 సమయంలో ఆక్సిజన్ అందక ఎంతో మంది అల్లాడిపోయారని ప్రాణవాయువు అందక ఇబ్బంది పడుతున్న వారి కోసం ప్రాణవా



యువును అందించే యంత్ర పరికరాన్ని సొంత సొమ్ములతో కొనుగోలు చేసి ఇవ్వాలనే ఉద్దేశంతోనే కుటుంబ సభ్యుల సహకారంతో ఆక్సిజన్ కాన్సన్ట్రేషన్ యంత్రాన్ని సంస్థకు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# జాతీయ ఇంధన వారోత్సవాలు - 2025

**– "ఇంధన పొదుపు - భవిష్యత్ రక్షణ" నినాదంతో ఇంధన సంరక్షణ అవగాహన ర్యాలీ**




**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జాతీయ ఇంధన వారోత్సవాలు – 2025 సందర్భంగా మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో విద్యుత్ పొదుపు వారోత్సవాల పోస్టర్‌ను కలెక్టర్ కీర్తి చేకూరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, విద్యుత్‌ను ప్రకృతి వనరుగా కాకుండా అమూల్యమైన సంపదగా భావించినప్పుడే ఇంధన పొదుపు లక్ష్యం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అవసరం ఉన్న చోట మాత్రమే విద్యుత్ వినియోగించాలని, దుర్వినియోగాన్ని నివారించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. విద్యుత్ పొదుపు వల్ల వినియోగదారుల బిల్లులు తగ్గడమే కాకుండా రాష్ట్రంపై అదనపు ఆర్థిక భారం తగ్గుతుందని, పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదం చేస్తుందని తెలిపారు. విద్యుత్ అవసరం ఉన్నప్పుడు మాత్రమే వినియోగించాలని, అవసరం లేని సమయంలో వినియోగాన్ని నియంత్రించాలని కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. డిసెంబర్ 14 నుంచి 20 వరకు జాతీయ ఇంధన వారోత్సవాలు నిర్వహిస్తున్న క్రమంలో భాగంగా ఈ రోజు అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం (కలెక్టర్ గారి బంగ్లా, వై జంక్షన్) నుంచి దేవీ చౌక్, రాజమహేంద్రవరం వరకు ఏపీఈపిడీసీఎల్ ఆధ్వర్యంలో ఇంధన సంరక్షణ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో అధికారులు, విద్యార్థులు, యువత, ప్రభుత్వ ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, జిల్లా ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ర్యాలీ ఉద్దేశాన్ని వివరిస్తూ ఏపీఈపిడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ టి. తిలక్ కుమార్ మాట్లాడుతూ, విద్యుత్ పొదుపు అవసరంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడమే లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో చైతన్యం పెంచేందుకు పాఠశాలల్లో వ్యాస రచన, వక్తృత్వం, చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా వారోత్సవ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. రానున్న 10 సంవత్సరాల్లో రాష్ట్రంలో సుమారు 30 శాతం విద్యుత్ లోటు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపారు. విద్యుత్ పొదుపు – రాష్ట్ర ఆర్థిక ప్రగతికి మదుపు అని పేర్కొన్నారు.

## జీవో 36 అమలు కోరుతూ సహకార ఉద్యోగుల ధర్నా

**– 2019 ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్**

**– 22న డిసిసిబి బ్యాంకువద్ద ధర్నాను జయప్రదం చేయాలని పిలుపు**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల జేఏసీ పిలుపు మేరకు జిల్లా సహకార కార్యాలయం వద్ద ఉద్యోగులు సిఐటియు ఆధ్వర్యంలో జీవో నెంబర్ 36 తక్షణ అమలు కోరుతూ ధర్నా నిర్వహించి, డిసిఓ శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందించారు.

ఈ సందర్భంగా సహకార ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కే. ఆదినారాయణ, సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషబాబ్జి మాట్లాడుతూ, 2019 పేరివిజన్ తక్షణం అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఉద్యోగులకు గ్రాడ్యుటీ చెల్లించాలని, 62 సంవత్సరాలకు పదవీ విరమణ వయసు జీవోను అన్ని సహకార సంస్థల్లో అమలుచేయాలని, 2019లో చేరిన ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని అనేక సంవత్సరాలుగా డిమాండ్ చేస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ సంఘాలతో వేతన ఒప్పందం జరిగి అనేక సంవత్సరాలు గడుస్తున్నా అమలు చేయకుండా ఉద్యోగులను మోసం చేస్తున్నారని విమర్శించారు. 2019లో విడుదల చేసిన జీవో నెంబర్ 36 ప్రకారం హెచ్ఆర్ పాలసీ అమలు చేసేంతవరకు సహకార ఉద్యోగులు పోరాటాలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ నెల 22న డిసిసిబి బ్యాంకువద్ద జిల్లా ధర్నాను జయప్రదం చేయాలని ఉద్యోగులకు పిలుపునిచ్చారు. అప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే నిరవధిక సమ్మెకు వెనుకాడబోమని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, సహకార ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నరసరాజు, జిల్లా కోశాధికారి జి.అప్పలరాజు, అగ్రహారం రెడ్డి, చంటిబాబు, కోలంకి రాము, డి.సుబ్బారావు, గోవిందరెడ్డి, చిట్టియ్య, వొమ్మంగి గణేష్ తదితర సంఘ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# సత్యదేవా డిగ్రీ కళాశాలలో మెగా మెడికల్ క్యాంప్



అన్నవరం, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం గ్రామంలో శ్రీ సత్యదేవా డిగ్రీ కళాశాలలో సూర్యోదయ హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ పి.శివకుమార్ మరియు డాక్టర్ భరత్ డెంటిస్ట్ వారి సహకారంతో మెడికల్ క్యాంప్ కాలేజీలో చదివి విద్యార్థులు మరియు తల్లిదండ్రులు వచ్చే రోగాలు ముందుగానే పసిగడితే వాటిని చాలా త్వరగా నయం చేసుకోవచ్చు తెలియజేశారు ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా చిలుకూరి రామకుమార్ మింట్ డైరెక్టర్ ఉచిత మెడికల్ క్యాంపు యొక్క ప్రాముఖ్యతను వివరించారు ఈ కార్యక్రమంలో పర్వత సురేష్ మద్ది, రామారావు, జనసేన బాబి కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, అధ్యాపకేతర సిబ్బంది మరియు సూర్యోదయ హెల్పింగ్ హాండ్స్ సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు. ఇందులో సుమారు 100 మందికి పైగా పాల్గొన్నట్లు సేవా సమితి సభ్యులు తెలియచేశారు. సేవా సంస్థ వారికి స్థానిక కళాశాల యాజమాన్యం అభినందించారు.

# దేశ స్థాయి మెడికల్ డివైసెస్ తయారీలో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర

**– ఎంపీ సానా సతీష్ బాబు ప్రశ్నకు కేంద్ర సమాధానం**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** దేశంలో మెడికల్ డివైసెస్ తయారీని బలోపేతం చేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ (పిఎల్‌ఐ) స్కీమ్ పురోగతిపై రాజ్యసభలో ఎంపీ సానా సతీష్ బాబు ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు రసాయనాలు మరియు ఎరువుల మంత్రిత్వ శాఖ రాష్ట్ర మంత్రి శ్రీమతి అనుప్రియా పాటిల్ గారు లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు.ఆమె తన సమాధానంలో, పీఎల్‌ఐ స్కీమ్ ప్రారంభమైనప్పటి నుంచి అనేక మెడికల్ డివైసెస్ తయారీ ప్రాజెక్టులు ఆమోదం పొందినట్టు తెలిపారు. ఈ ప్రాజెక్టులు సీటీ స్కానర్లు, ఎంఆర్‌ఐ భాగాలు, డయాలిసిస్ పరికరాలు, వెంటిలేటర్లు, ఆక్సిజన్ కాన్సంట్రేటర్లు, గుండె సంబంధిత వైద్య పరికరాల తయారికి సంబంధించినవిగా ఉన్నాయని వివరించారు.

కేంద్రం ఇచ్చిన సమాధానంలో ముఖ్యంగా విశాఖపట్నంలోని ఆంధ్రప్రదేశ్ మెడ్‌టెక్ జోన్ (ఎఎంటిజెడ్) లో పీఎల్‌ఐ స్కీమ్ కింద ఆమోదం పొందిన ప్రాజెక్టులు ఉన్నాయని స్పష్టం చేసింది. దీంతో దేశ స్థాయి మెడికల్ డివైసెస్ తయారీలో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషిస్తున్నట్టు పార్లమెంట్ వేదికగా నమోదు అయింది. ఎఎంటిజెడ్ ను 2016 ఏప్రిల్ 30న అప్పటి ముఖ్యమంత్రి, నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేయగా, ఇది దేశంలోనే తొలి ప్రత్యేక మెడికల్ డివైసెస్ తయారీ హబ్‌గా గుర్తింపు పొందింది. ప్రస్తుతం ఇది వైద్య పరికరాల ఆవిష్కరణ, పరీక్షలు, తయారీకి ప్రధాన కేంద్రంగా కొనసాగుతోంది. అలాగే, 2023లో పీఎల్‌ఐ స్కీమ్‌లో తక్కువ అమ్మకాల పరిమితితో కేటగిరీ–బి ప్రాజెక్టులను ప్రవేశపెట్టినట్టు మంత్రి తెలిపారు. ఈ మార్పుల తర్వాత మూడు అదనపు దరఖాస్తు దశలు నిర్వహించగా, ఈ స్కీమ్‌కు ఒక సంవత్సరం గెస్టేషన్ పీరియడ్ ఉండి, 2027 మార్చి వరకు కొనసాగనుంది అని పేర్కొన్నారు.
మెడికల్ డివైసెస్ రంగంలో పరిశోధన, ఆవిష్కరణలకు ప్రోత్సాహంగా పిఆర్‌ఐపి స్కీమ్, మెడికల్ డివైసెస్ కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, అలాగే సిడిఎస్‌సిఓ ఆన్‌లైన్ లైసెన్సింగ్ వ్యవస్థను కేంద్ర ప్రభుత్వం బలోపేతం చేసినట్టు కూడా ఆమె తెలిపారు. ఈ ప్రశ్న ద్వారా ఎంపీ సానా సతీష్ బాబు, జాతీయ మెడికల్ డివైసెస్ విధానంలో ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న ప్రాధాన్యతను స్పష్టంగా పార్లమెంట్ రికార్డుల్లో నమోదు చేయించారు.

## వెంకన్న సన్నిధిలో సినీ నటులు రోషన్ కనకాల



**ఆత్రేయపురం, మేజర్‌న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారిని మంగళవారం హీరో రోషన్ కనకాల దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శేష వస్త్రములతో సత్కరించారు. చైర్మన్ ముదునూరు వెంకట్ రాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, సూపరెండెంట్ రాంబాబు స్వామివారి చిత్రపటాన్ని అందించారు.

## ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా 300 మందికి ఉచిత వైద్య సేవలు




**అడ్డతీగల, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ మండల కేంద్రమైన అడ్డతీగలలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో మంగళవారం నిర్వహించిన ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఉచిత మెడికల్ శిబిరం ద్వారా మండలంలోని 300 మంది నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు అందించడంతోపాటు మందులను కూడా సరఫరా చేసినట్లు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు రమణారెడ్డి బిజెపి రాష్ట్ర కార్యదర్శి స్వప్న కుమారి పేర్కొన్నారు. అడ్డతీగల మండలంలోని కూటమి నాయకులు అందరూ ఈ ఉచిత వైద్య శిబిరానికి సహాయ సహకారాలు అందించడంతోపాటు నిరుపేద రోగులను తీసుకురావడంలో తమ వంతు పాత్ర నిర్వహించడంతో వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని స్థానిక నాయకులు పేర్కొన్నారు. బిపి షుగర్ కంటి సమస్యలతో బాధపడుతున్న అనేకమంది ఈ వైద్య శిబిరం ద్వారా అధినాతన పరీక్షలు ఉచితంగా చేయించుకోవడమే కాకుండా మందులను కూడా ఇటువంటి ఖర్చు లేకుండా పొందినట్లు తెలిపారు

రాజమండ్రికి చెందిన జిఎస్ఎల్ ఆసుపత్రి నుండి వైద్యులు దుర్గాప్రసాద్, నాని బాబు , రామకృష్ణ దొర, శ్రీకాంత్, చిట్టి వైద్య సేవలు అందించగా మండలంలోని పలువురు కూటమి నాయకులు వారికి సహాయ సహకారాలు అందజేశారు.

# మహిళల భద్రతకే ఉజ్వల 3.0 గ్యాస్ కనెక్షన్ల పంపిణీ



**శంఖవరం, మేజర్ న్యూస్ :** మహిళల ఆరోగ్య భద్రతకే కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ఉజ్వల పథకంలో గ్యాస్ కనెక్షన్లను ఉచితంగా పంపిణీ చేస్తున్నదని ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా పేర్కొన్నారు. వంటల తయారీకి ఒకప్పుడు సంప్రదాయ పద్ధతిలో కట్టెలు, బొగ్గుల పొయ్యిలను మహిళలు వాడేవారని, ఈ విధానంలో మహిళలు అనారోగ్యానికి గురవ్వడంతో పాటు అనేక ప్రమాదాలకు గురయ్యే వారని, ఈ పరిస్థితిని మార్చడానికి కేంద్ర ప్రభుత్వం ఉచిత గ్యాస్ కనెక్షన్లను పంపిణీ చేస్తోందని సత్య ప్రభ రాజా వివరించారు.మండలంలోని కత్తిపూడి గ్రామంలో గాబు గంగాధర్, పాపయమ్మ కళ్యాణ మండపం నందు కత్తిపూడి, శంఖవరం,రౌతులపూడి ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం నిర్వహించిన ఉజ్వల ఉచిత గ్యాస్ కనెక్షన్లు పంపిణీ బహిరంగ సభా కార్యక్రమానికి ముఖ్యఅతిధిగాహజరైన ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. మహిళలకు ఆస్థి హక్కును కల్పించినప్పటికీ దేశంలో చాలా మంది మహిళలకుటుంబాలకు అసలు ఆస్థి పాస్తులు లేవని ఆమె పేర్కొన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వాలు వివిధ పథకాల ద్వారా చేయూత ఇస్తున్నాయి అన్నారు. ఈ పథకం ద్వారా వచ్చే కనెక్షన్లను అమ్ముకోవద్దనీ, అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన లబ్దిదారులను కోరారు. ఈ రోజు గ్యాస్ కనెక్షన్లను లాంఛనంగా పంపిణీ చేస్తున్నారని, మిగతావి ఊర్ల వారీగా పంపిణీ చేస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చిలుకూరి రాంకుమార్,, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్న ఈశ్వరుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పర్వత సురేష్, ప్రత్తిపాడు మార్కెట్ కమిటీ చైర్మన్ బద్ది మణి రామారావు, కత్తిపూడి సొసైటీ చైర్మన్ గాబు కృష్ణమూర్తి, కత్తిపూడి టౌన్ అధ్యక్షులు కేలంగి జనార్ధన్, మాజీ ఎంపీటీసీ సాధనాల లక్ష్మీ బాబు, కంచిపోయిన శ్రీను, సీతంపేట నాయకులు పిర్ల అప్పారావు, సర్ఘం గోవింద్, కార్యకర్తలు, లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 'ది శంఖవరం ప్రెస్ క్లబ్' నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం

**– అధ్యక్షుడిగా రేలంగి దొరబాబు**



**శంఖవరం, మేజర్ న్యూస్ :** శంఖవరం మండలంలోని అన్నవరం పంచాయతీని మినహాయించి మిగతా 13 పంచాయతీలకు చెందిన "ది శంఖవరం ప్రెస్ క్లబ్" నూతన కార్యవర్గం ఎన్నిక విజయవంతంగా జరిగింది. శంఖవరం మాజీ సర్పంచ్ పగడాల మోహన్ సన్యాసిరావుకు స్థానికంగా ఉన్న వ్యవసాయ క్షేత్రంలో సీనియర్ జర్నలిస్ట్ జక్కల నాగసత్యనారాయణ ఎన్నికల అధికారిగా మంగళవారం నిర్వహించిన ఈ ఎన్నికల ప్రక్రియ కార్యక్రమానికి ప్రెస్ క్లబ్బులోని మొత్తం 23 మంది విలేకరులు ఉన్నారు. నలుగురు విలేకరులు వివిధ వ్యక్తిగత కారణాలవల్ల ఈ ఎన్నికకు హాజరు కాలేదు. మిగతా 19 మంది విలేకరులతో నాలుగింట మూడొంతులు హాజరు (కోరం) సరిపోడంతో వీరి నుంచి అధ్యక్షుడుగా రేలంగి దొరబాబు, ఉపాధ్యక్షుడిగా కోలా చంద్రరావు, కార్యదర్శిగా గుణపర్తి అపురూప్, సంయుక్త కార్యదర్శిగా బైరా రామారావు, కోశాధికారిగా యండమూరి వెంకట్రావు (బాబి), సమన్వయకర్తగా బోట్ల లోవరాజు, గౌరవ అధ్యక్షులుగా జక్కల నాగసత్యనారాయణ, కేళంగి హరినాథ్ ఎన్నిక అయ్యారు. మిగతా వారు సభ్యులుగా కొనసాగుతారు. ప్రెస్ క్లబ్ సభ్యులు, వారి కుటుంబాల్లోని సభ్యుల కష్ట, నష్టాల్లో అందరు విలేకరులు సమిష్టిగా చేదోడు వాదోడుగా ఉంటూ, విలేకరుల సంక్షేమానికి పరస్పరం కృషి చేయాలని ఈ సందర్భంగా ది శంఖవరం ప్రెస్ క్లబ్ ఏకగ్రీవంగా తీర్మానించింది. నూతన అధ్యక్షుడు రేలంగి దొరబాబుకు శాలువాలు కప్పి, పూల మాలాలంకృతులను చేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శంఖవరం మాజీ సర్పంచ్ పగడాల మోహన్ సన్యాసిరావు ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు.

## సిఐటియు మహాసభలను జయప్రదం చేయండి

**–సిఐటియు పిఠాపురం మండల కన్వీనర్ కె. చిన్న**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** సిఐటియు 18వ జాతీయ మహా సభలను జయప్రదం చేయాలని పిఠాపురం మండల కన్వీనర్ కె. చిన్న పిలుపునిచ్చారు. మహాసభల పోస్టర్ ను ఆవిష్కరించారు.. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. సవరించిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని నినాదాలు చేశారు. సీఐటీయూ మండల కన్వీనర్ కె.చిన్న, ఓమ్మి గోవిందు, విశ్వనాథం మాట్లాడుతూ... ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో నాలుగు లేబర్ కోడ్స్ లను తీసుకువచ్చి కార్మికులను బానిసలుగా చేసే ప్రయత్నం చేస్తుందని, దీనికి వ్యతిరేకంగా మరియు కార్మికులు సాధించుకున్న 29 కార్మిక హక్కు చట్టాలు యధావిధిగా కొనసాగించాలని, సమాన పనికి సమాన వేతనం నెలకి రూ. 26 వేల రూపాయలు వచ్చే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని, కోటమ్మ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు పునరుద్ధరణ చేస్తామని హామీ ఇచ్చిందని, నేటికి 17 నెలలు కావస్తున్న హామీని అమలు చేయలేదని, నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని, మహిళలకు భద్రత తదితర డిమాండ్ల సాధనకై ఈ జాతీయ మహాసభల్లో సిఐటియు నాయకులు దిశానిర్దేశం చేస్తారని తెలిపారు. జనవరి నాలుగో తేదీన చలో విశాఖకు వచ్చి 18వ జాతీయ సిఐటియు మహాసభలు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు డి. సత్యనారాయణ, పి. గోవిందా చారి, బి. అప్పన్నబాబు, గోపాలకృష్ణ , నాగేశ్వరరావు, సూర్యనారాయణ, సత్తిబాబు, గాంధీ, పెదపాటి, సత్యనారాయణ, మోహనాచార్యులు, వల్లూరి రాజబ్బాయ్, సీతయ్య తదితరులు పాల్గొన్నారు.